

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

గురువారం 5 మార్చి 2026 పేజీలు 8


## వెంచర్ పై అధికారుల మౌనం

# వెనుకున్న మర్మం ఏమిటీ..?

- సమృద్ధిగా సమస్యలు..
- పరిష్కారం చూపేదెల..
- కమిషనర్ నిర్లక్ష్యం పై నీలినిడలు

**మహబూబ్‌నగర్ (జడ్చర్ల) సూర్య ప్రతినిధి:** సమృద్ధిగా సమస్యలున్న అడ్డ గోలు వెంచర్ల పై అధికారులు మౌనం దాల్చడం వెనుకున్న మర్మమేమిటని పలువురు పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కుటుంబ వారసత్వ సమస్యల కారణంగా కోర్టు మెట్లేక్కిన వివాదం పక్కకు పెట్టి అడ్డ దారిలో అనుమతులు ఇచ్చిన అధికారులు, అన్నీ తెలిసి కూడ చర్యలకు వెనక డడంలోనిమతలబు ఏమిటని చర్చించుకుంటున్నారు. డీటీసీపీ లే ఔట్‌లో టౌన్ ప్లానింగ్ అధికారుల నివేదిక ఆధారంగా నాలా సర్టిఫికెట్, పట్టాదారుల క్లియరెన్స్, (నో అబ్జెక్షన్స్)తో పాటు





రోడ్ల విస్తరణ,డెవలప్మెంట్ పనులు, డ్రైనేజి నిర్మాణం, తాగునీతి వసతి, విద్యుత్ పనులు, 10 శాతం భూమి మున్సిపాల్టికి రిజిస్ట్రేషన్ వంటి అంశాలన్నిం టిని పరిశీలించిన తర్వాత నిబంధనల మేరకు అనుమ తులు మంజూరు చేయవలసి ఉంటుంది. ఇవేమి పట్టని అధికారులు, నిబంధనలన్నీ నామ మాత్రంగా పరిశీలించి, కోర్టు వివాదాన్ని పట్టించు కో కుండా ఏపక్షంగా నిబంధన లకు నీళ్లోదిలి అనుమతులు జారిచేసినట్లు స్థానికంగా ఆరోపణలు వినిపిస్తున్నవి. ఇదే విషయమై వస్తున్న ఆరోపణలు సైతం సోషల్ మీడియాలో వైరల్ గా మారిం ది. అనుమతులు ఇచ్చే ముం దు అన్నీ తానై ఓ జర్నలిస్టు అధికారుల ముందు షో చేస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే గంగాపూర్ రోడ్డులో ఉన్న వెంచర్ లో రియల్టర్లు చేస్తున్న మాయా జాలం అంతా ఇంత కాదని పలువురు చర్చించుకుంటు న్నారు.

# తాడూర్ పీహెచ్‌సీనీ ఆకస్మిక తనిఖీచేసినజిల్లా కలెక్టర్



**నాగర్‌కర్నూల్, సూర్యన్యూస్:** నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలోని తాడూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలను సమగ్రంగా పరిశీలించి, రోగులకు నాణ్యమైన చికిత్స అందేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా ఔట్‌పేషెంట్ విభాగాన్ని సందర్శించి, రోగులతో నేరుగా మాట్లాడి చికిత్స విధానం, ఔషధాల లభ్యతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం రక్త నమూనా పరీక్షల విభాగాన్ని పరిశీలించి, రోజుకు ఎంతమందికి పరీక్షలు నిర్వహిస్తున్నారో, ఫలితాలు ఎంత సమయంలో అందిస్తున్నారో ఆరా తీశారు. పరీక్షల నిర్వహణలో ఆలస్యం జరగకుండా చూడాలని సూచించారు. ఆరోగ్య కేంద్రంలోని ప్రసూతి విభాగం, ఇంజెక్షన్ గది, ఔషధ నిల్వ గది తదితర విభాగాలను పర్యవేక్షించిన కలెక్టర్ రోగుల రికార్డులు, హాజరు రిజిస్టర్లు, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. అవసరమైన మందులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, ప్రభుత్వ పథకాల అమలు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. అనారోగ్య సమస్యలతో ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి సమయానికి వైద్యం అందించడమే ప్రాథమిక లక్ష్యమని పేర్కొన్న ఆయన, సిబ్బంది సమయపాలన పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

# టైమ్ 11 దాటిన పత్తాలేని తహసిల్దార్

- తహసిల్దార్ కోసం వేచి చూస్తున్న రైతులు
- ఉదయం 11 గంటలకు ఖాళీగా కుర్చీలు




**మల్దకల్ సూర్య న్యూస్:** పరిపాలన వ్యవస్థ సక్రమంగా నడవాలంటే అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలి. ఏ ప్రభుత్వానికైనా మంచి పేరు రావాలంటే అధికారుల కృషి ఉండాల్సిందే. కానీ ఇక్కడ మాత్రం తరచూ సమయపాలన పాటించకపోవడం పట్ల ప్రజలు, రైతులు ఆగ్రహం వ్యక్తం చేసిన సంఘటన జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని తహసిల్దార్




కార్యాలయం వద్ద బుధవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే... స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఉదయం 11 గంటలు దాటిన కార్యాలయంలో కేవలం ధరణి కంప్యూటర్ ఆపరేటర్, వీఆర్‌ఏ మాత్రమే వీధిలో ఉన్నారు. దీంతో అక్కడే తహసిల్దార్ కోసం పడిగాపులు కాసిన రైతులు, ప్రజలు విలేకరులకు సమాచారం అందించారు. విలేకరులు వెళ్లి చూడగా తహసిల్దార్ తో పాటు పలువురు అందుబాటులో లేరు. తరచూ సమయపాలన పాటించడం లేదని పలువురు రైతులు వాపోయారు. గతంలో అధికారుల గురించి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన అధికారులు తీరు మారడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. నెల నెల వేల రూపాయలు వేతనం తీసుకుంటున్న విధుల పట్ల నిర్లక్ష్యం వహించడం ఏమిటని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇక్కడ జిల్లా అధికారుల పర్యవేక్షణ



లేకపోవడంతో ఆడిందే ఆటగా పాడిందే పాటగా నడుస్తున్నారు. కార్యాలయానికి వెళ్లే సన్నిహితులకు ప్రాధాన్యత ఇస్తూ, సామాన్యులను పట్టించుకోవడం ఏమిటోనని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు.

# మెనూ పక్కాగా అమలు చేయాలి

- జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా
- జిల్లా కేంద్రంలో వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్



**మహబూబ్‌నగర్,సూర్య ప్రతినిధి:** మెనూ పక్కాగా అమలు చేస్తూ విద్యార్థిని లకు నాణ్యమైన ఆహారం అందించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆదేశించారు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో కలెక్టర్ బంగ్లా సమీపంలో ఉన్న ప్రభుత్వ బి.సి. బాలికల సంక్షేమ వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వసతిగృహంలో భోజనం మెనూప్రకారం అందించాలని, అలాగే వసతిగృహంలో పరిశుభ్రతను పాటించాలని అధికారులకు సూచించారు. తనిఖీలో భాగంగా కలెక్టర్ వసతి గృహంలోని కిచెన్ షెడ్, డైనింగ్ హాల్, డార్మిటరీ గదులు, మరుగుదొడ్లు, పరిసర ప్రాంతాలను పరిశీలించారు. విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి, వారికి డైట్ ప్రకారం రుచికరమైన, పోషకాహారం అందుతున్నదా లేదా అని అడిగి తెలుసుకున్నారు. వసతి గృహంలో ఉన్న విద్యార్థుల సంఖ్య, గదుల సంఖ్య, విద్యార్థులు ఎలా చదువుతున్నారు, వారు ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి పలుప్రశ్నలుఅడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ, ప్రస్తుతం వసతి గృహంలో సుమారు 250 మంది బాలికలు



నివసిస్తున్నామని, అయితే డార్మిటరీ గదులు తగినంతగా లేవని తెలిపారు. దీనిపై స్పందించిన కలెక్టర్ పంచాయతీరాజ్ ఈఈకి పరిశీలించేం దుకు తగు ఆదేశాలు జారీ చేయనున్నట్లు తెలిపారు విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందేలా చూడాలని, తాగునీటిలో పి.పి.ఎం శాతాన్ని తరచూ పరీక్షించాలని సిబ్బందిని ఆదేశించారు. టెన్త్ క్లాస్ చదువుతున్న ఒక విద్యార్థిని మాట్లాడుతూ, తాము మార్కెట్ రోడ్ పాఠశాలలో చదువుతున్నామని, మిగతా 2లో

# మెనూ పక్కాగా అమలు చేయాలి

**(మొదటి పేజీ తరువాయి)**

తెలుగు, హిందీ, బయో సైన్స్ ఉపాధ్యాయుల కొరత ఉందని తెలిపారు. ఈ విషయంపై కూడా సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడతానని కలెక్టర్ తెలిపారు. అదనంగా, వసతి గృహంలోని బోర్‌వెల్ మరమ్మతులు, సీసీ కెమెరాల వ్యవస్థ, సిబ్బంది పనితీరు తదితర అంశాలపై కూడా కలెక్టర్ వివరాలు తెలుసుకున్నారు. అనంతరం భోజనాన్ని పరిశీలించిన కలెక్టర్, డైట్ మెనూను కచ్చితంగా అమలు చేయాలని, సమయపాలన పాటించాలని, వసతి గృహంలో పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని సిబ్బందికి ఆదేశించారు.

## ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ పండుగలు ప్రారంభం



**తెలకపల్లి సూర్యన్యూస్:** తెలకపల్లిమండల కేంద్రంలో శ్రీ రేణుక ఎల్లమ్మ పండుగలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పండుగలు సందర్భంగా రేణుక ఎల్లమ్మ తల్లి ప్రతిష్టా కార్యక్రమం జరిగింది. ఈ పండుగలు వారం రోజులపాటు కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు భక్తులు పాల్గొన్నారు.

## రంగుల హోలీ సందడితో యువత సంబరం



**నర్వ సూర్యన్యూస్:** పండితులు చెప్పిన ప్రకారం మూడవ తారీఖు మంగళవారం రోజు చంద్రగ్రహణం ఉండడంతో హోలీ పండుగను ఆడకూడదని సూచించడంతో, యువత నాలుగవ తారీఖు బుధవారం రోజు రంగుల హోలీని ఘనంగా జరుపుకున్నారు. నర్వ మండల కేంద్రంలో వివిధ గ్రామాలలో యువకులు, చిన్నారులు కలిసి పరస్పరం రంగులు చల్లుకుంటూ ఆనందోత్సాహాలతో పండుగను నిర్వహించారు. డీజే పాటలు, కేరింతల మధ్య హోలీ సంబరాలు జోరుగా సాగాయి. పెద్దలు కూడా యువత ఉత్సాహాన్ని అభినందిస్తూ పండుగను సురక్షితంగా జరుపుకోవాలని సూచించారు. చంద్రగ్రహణం కారణంగా ఒక రోజు వాయిదా పడిన హోలీ పండుగ బుధవారం రోజు మరింత ఉత్సాహంగా, ఆనందంగా జరగడం విశేషం. సిపూర్ గ్రామమంతా రంగుల మయంగా మారి పండుగ వాతావరణం నెలకొంది.

## విహెచ్‌పి ఆధ్వర్యంలో పేటలో ఘనంగా హోలీ సంబరాలు




**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** నారాయణ పేట విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఘనంగా హోలీ సంబరాలు జరుపుకున్నారు రంగులతో ఆడుకుంటూ ఆనందించే ఏకైక పండుగ హోలీ. ప్రతి సంవత్సరం ఫాల్గుణ శుద్ధ పౌర్ణమి నాడు హోలీ పండుగ జరుపుకుంటాం హోలీ పండుగను హోలికా పూర్ణిమ అని కూడా అంటారు పట్టణంలో ఎక్కడ చూసినా చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు రంగులు పూసుకుని ఎంతో ఆనందంగా పండుగ జరుపుకుంటున్నారు. జీవితాల్లో ఆనందాన్ని నింపడమే ఈ పండుగ ముఖ్య ఉద్దేశం. రంగులతోనే కాకుండా డీజే పాటలు, రెయిన్ డ్యాన్స్‌లతో ఎంజాయ్ చేస్తున్నారు. పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకుని రసాయన రంగులతో ఆడకుండా సేంద్రియ రంగులతో హోలీ జరుపుకున్నారు తెల్లవారుజాము నుంచే హోలీ సంబరాలు మొదలయ్యాయి. యువతరం ఈ పండుగను స్నేహితులు, కుటుంబ సభ్యులతో రంగుల హరివిల్లుల్లో ఆటలతో ఘనంగా జరుపుకుంటున్నారు. చాలా మంది ఒకరికొకరు రంగులు వేసుకుని సెల్ఫీలు దిగుతున్నారు. స్మార్ట్‌ఫోన్‌లు వచ్చాక ఫోటోలు తీయడం యువతకు అలవాటుగా మారింది. మరోవైపు కామ దహన వేడుకలను పట్టణ ప్రజలు ఘనంగా జరుపుకున్నారు

# పెట్టి చాకిరీలో ఉన్న కార్మికుల విముక్తి

- తెలకపల్లి మండలంలో గత ఐదు సంవత్సరాల నుండి కూలీలతో వెట్టి చాకిరి
- ప్రకాశం జిల్లా కూలీలుగా గుర్తింపు
- తెలకపల్లి తాసిల్దార్ విజయ్ కుమార్ బృందం ఆధ్వర్యంలో 29 మందిని విముక్తి



**తెలకపల్లి సూర్యన్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లాలోని తెలకపల్లి మండల సమీపంలో కల్వకుర్తి రహదారిలో బొగ్గుబట్టిలో గత ఐదుసంవత్సరాలు నుండి పెట్టిచాకిరీలో కూలీల ఉన్నట్లు అధికారులు బుధవారం గుర్తించారు. ప్రకాశం జిల్లా కురిచేడు మండలం వి వై కాలనీకి చెందిన గిరిజన కూలీలుగా గుర్తించడం జరిగింది. ఇట్టి విషయాన్ని ఇండియా లేబర్ లైవ్ సంస్థ మరియు కోనేరు స్వచ్ఛంద సంస్థ వారు, గురువారం నాగర్ కర్నూల్ ఆర్డీవోకు ఫిర్యాదు చేయగా. వెంటనే ఆర్డీవో, సురేష్ తెలకపల్లి తాసిల్దార్ విజయ్ కుమార్ కు ఆదేశించడంతో వెంటనే తాసిల్దార్ విజయ్ కుమార్ బృందం మరియు పోలీసు బృందం ఎస్సై నరేష్ , జిల్లా లేబర్ అధికారి రాజకుమార్. జిల్లా బాలల హక్కుల పరిరక్షణ కమిటీ డిసిపిఓ శ్రీశైలం. ఆధ్వర్యంలో వెంటనే కూలీలను వెట్టి చేయించుకుంటున్న స్థలం దగ్గరికి చేరుకున్నారు. అధికారులు వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తాసిల్దార్ విజయ్ కుమార్ మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాల నుండి వెట్టిచాకిరి బొగ్గుబట్టీలలో మగ్గుతూ పనిచేస్తున్నమని గిరిజన చెంచు కుటుంబాలు గోడునా విలపించారు. మమ్మల్ని ఎలాగైనా రక్షించండి. మమ్మల్ని విముక్తి కల్పించి మ స్వగ్రామానికి తరలించండి అంటూ అధికారుల కాళ్లపై పడి వేడుకుంటున్నారు. అధికారులు మీకు రక్షణగా ఉంటాము మేము మిమ్మల్ని రక్షించి మీ ప్రాంతానికి పంపిస్తామంటూ వారు భరోసా ఇచ్చారు. పనిలో ఉన్నటువంటి ఆరు కుటుంబాలకు 29 మంది కూలీల మరియు పిల్లల విముక్తి కల్పించి జిల్లా కార్మిక శాఖ మరియు జిల్లా బాలల హక్కుల పరిరక్షణ కమిటీ సభ్యులకు అప్పగించారు. బొగ్గు బట్టీ యజమాని లాలుపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటా మ ని. తాసిల్దార్ విజయ్ కుమార్ మరియు ఎస్ఐ నరేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్మిక శాఖ అధికారి రాజకుమార్. డిసిపియు శ్రీశైలం. దళిత బహుజన రిసోర్సెంటర్ అధ్యక్షులు సురేష్ బాబు. విజయ, ఈశ్వర్, కోనేరు కోఆర్డినేటర్ ఆంజనేయులు. ఏరియాకోఆర్డినేటర్ జాకీర్ హుస్సేన్. రెవిన్యూ ఇన్స్పెక్టర్ రామస్వామి. చైల్డ్ హెల్ప్ లైన్ ప్రమీల. తదితరులు ఉన్నారు.

## రాయికల్ చెరువులో గల్లంతైన విద్యార్థి మృతదేహం లభ్యం: విషాదంలో ఐజ మండలం కొత్తపల్లి గ్రామం



**ఐజ సూర్య న్యూస్:** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పరిధిలోని రాయికల్ శివారులో గల చెరువులో ఈతకు వెళ్లి గల్లంతైన డిగ్రీ విద్యార్థి రాజు మృతదేహం బుధవారం లభ్యమైంది. జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన రాజు, షాద్‌నగర్ జాతీయ రహదారి పక్కనే ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల వసతి గృహంలో డిగ్రీ చదువుతున్నాడు. మంగళవారం హోలీ పండుగ సెలవు కావడంతో మరో నలుగురు స్నేహితులతో కలిసి ఫరూఖ్ నగర్ మండలం రాయికల్ శివారులోని చెరువులో ఈతకు వెళ్లిన రాజు, లోతు ఎక్కువగా ఉండటంతో నీటిలో మునిగి గల్లంతయ్యాడు. విషయాన్ని గమనించిన స్నేహితులు వెంటనే అధికారులకు సమాచారం అందించారు. పోలీసుల సమాచారం మేరకు రంగంలోకి దిగిన ఎన్డీఆర్ఎఫ్ బృందాలు బుధవారం ఉదయం నుండి గాలింపు చర్యలు చేపట్టి, మధ్యాహ్నం సమయానికి విద్యార్థి మృతదేహాన్ని వెలికితీశారు. చేతికి అందొచ్చిన కొడుకు విగతజీవిగా పడి ఉండటం చూసి తల్లిదండ్రులు, బంధువులు గుండెలవిసేలా రోధించిన తీరు స్థానికులను కలచివేసింది. తోటి విద్యార్థి మరణంతో వసతి గృహంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గ్రామాల అభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర కీలకం - ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి



**మల్దకల్ సూర్యన్యూస్:** గ్రామీణ అభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర కీలకమని ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి అన్నారు. నూతనంగా ఎన్నికైన 25 గ్రామ పంచాయతీల వార్డు సభ్యులకు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని మల్దకల్ మండల కేంద్రంలోని రైతు వేదిక, మండల మహిళా సమైక్య, ఎంపీడీవో కార్యాలయంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి 1.రైతు వేదికలో 95 మంది వార్డు సభ్యులు గాను 86 మంది 2. మండల మహిళా సమైక్య లో 63 మంది వార్డు సభ్యులు గాను 56 మంది 3. మండల పరిషత్ కార్యాలయంలో 86 మంది వార్డు సభ్యులు గాను 74 మంది హాజరయ్యారని, ఈ మూడు సెంటర్ల గాను 240 మంది గాను 216 మంది వార్డుసభ్యులు పాల్గొన్నారని ఎంపీడీవో ఆంజనేయరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డు మెంబర్లకు పంచాయతీ రాజ్ వ్యవస్థ కీలకమైన బాధ్యతలు కట్టబెట్టిందన్నారు. వార్డులో సమస్యలు గుర్తించి పరిష్కరించడంలో చురుగ్గా వ్యవహరించాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరేలా కృషి చేయాలన్నారు. పంచాయతీ రాజ్ చట్టం, గ్రామసభల నిర్వహణ, ఆర్థిక వ్యవహారాలు, అభివృద్ధి పథకాల అమలు, రికార్డుల నిర్వహణ తదితర అంశాలపై వార్డు సభ్యులకు అధికారులు వినయ్ కుమార్ రెడ్డి, ఎండి మస్తాన్ వలి, ధనుంజయ రెడ్డి, రాఘవేంద్ర మాస్టర్ ట్రైనర్ల ద్వారా అవగాహన కల్పించారు. వార్డు సభ్యులు శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ షేక్ జాకీర్ పాష,సూపరింటెండెంట్ పెద్ద నరసన్న, సీనియర్ అసిస్టెంట్ సూర్య ప్రకాశ్ రెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలు ఆరోగ్య కేంద్రం పరిశీలించిన గ్రామ సర్పంచ్ ఎస్ వెంకటేశ్వర్ రెడ్డి





**చిన్న చింతకుంట, సూర్యన్యూస్** కౌకుంట్ల మండల పరిధిలోని వ ం ం చ్చ ం త ల గ్రామంలో గ్రామ సర్పంచ్ సంగిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి గ్రామ ఉపసర్పంచ్ గద్దె నితిన్ కుమార్ ఇద్దరు కలిసి బుధవారం అంగన్వాడి సెంటర్లు ఆరోగ్య కేంద్రం పరిశీలించడం జరిగింది అంగన్వాడి సెంటర్లో గర్భిణీ స్త్రీలకు బాలింతలకు పోషక ఆహారం గురించి తెలుసుకొని అంగన్వాడి సెంటర్‌లో చెక్ చేయడం జరిగింది అలాగే గర్భిణీ స్త్రీలకు పోషక ఆహారం గుడ్లు పంపిణీ చేయడం జరిగింది తరువాత ఆరోగ్య కేంద్రంలో పాల్గొని సర్పంచ్ ఉప సర్పంచ్ బీపీ షుగర్ చెక్ చేసుకోవడం జరిగింది డాక్టర్ సిబ్బందితో మాట్లాడి గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరికి బీపీ షుగర్ ఇంకా మిగతా వ్యాధులు పరిశీలించి మెడిసిన్ ఇవ్వాలని ఆశా వర్కర్లకు డాక్టర్‌కు చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అంజనా దేవి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మైపాల్ రెడ్డి వార్డు సభ్యులు ఉల్లి రాజు కావాలీ అనురాధ ఉల్లి గోవిందమ్మ బోయ మహేందర్ తదితరులు పాల్గొన్నారు

## ప్రాణం పోసిన108 సిబ్బంది

**కోడేరు, సూర్యన్యూస్:** మండల పరిధిలోని కొండ్రావుపల్లి గ్రామానికి చెందిన నారాయణ (75) అనే వృద్ధుడు ఉదయం నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు లేవలేదు. దీంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురై 108 కి కాల్ చేశారు. అక్కడికి చేరుకున్న కోడేరు108 సిబ్బంది జి ఆర్ బి ఎస్ చెక్ చేయగా తక్కువగా ఉంది. ఐ వి డి25 కనెక్ట్ చేసిన కొద్దిసేపటికే నారాయణ లేచి నడిచారు. దీంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేసి 108 సిబ్బంది ఈఎంటి జయప్రకాష్. పైలట్ మహేష్ ను అభినందించారు. అక్కడనుండి ఆ వృద్దున్ని కోల్కున్న తక్షణమే కొల్లాపూర్ ఏరియా హాస్పిటల్ కి తరలించి వైద్య సేవలు అందిస్తున్నారు అని వారు తెలిపారు.



## వరాహబాద్ చెంచు పెంట అగ్నిప్రమాదం
## తోకల పార్వతమ్మ పూరి గుడిసె దగ్ధం
## కాళీ బూడిదైనా వసూలు తిండి గింజలు

**అచ్చంపేట సూర్యన్యూస్:** అమ్రాబాద్ మండల పరిధిలోని నల్లమల అడవి ప్రాంతంలో గల ఫరహాబాద్ చెంచు పెంటలో బుధవారం అగ్ని ప్రమాదం సంభవించింది. అటవీ శాఖ సిబ్బంది ఎండు గడ్డిని కాల్చుతుండగా గాలికి నిప్పు కనికలు ఎగిరిపడి చెంచుపెంట లోని తోకల పార్వతమ్మ కు చెందిన పూరి గుడిసె అగ్నికి ఆహుతి అయింది. ఈ అగ్ని ప్రమాద సంఘటనలో పార్వతమ్మకు చెందిన తిండి గింజలు, సౌర శక్తి పలకలు, బ్యాటరీలు, గృహోపకరణ వస్తు వులు, దుస్తులు, కాలి బూడిద అయ్యాయి. జరిగిన నష్టాన్ని అంచనా వేసి వెంటనే పార్వత మ్మకు ఆర్థిక సాయం అందజేయ నున్నట్లు అటవీశాఖ అధికారులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.



## ఉత్సాహంగా హోలీ వేడుకలు

**లింగాల, సూర్య న్యూస్ :** రంగుల కేళి హోలీ వేడుకలను లింగాల మండలంలోని వివిధ గ్రామాలలో బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఆనవాయితీ ప్రకారం సాంప్రదాయ రీతిలో రాత్రి వేళలలో కామ దహనం కార్యక్రమం జరిపిన పిదప మరుసటి రోజు హోలీ వేడుకలు నిర్వహించుకోవలసి ఉండగా మంగళవారం చంద్రగ్రహణం ఉండడంతో సోమవారం రాత్రి కామ దహనం నిర్వహించి బుధవారం రోజు హోలీ వేడుకలను గ్రామాలలో జరుపుకున్నారు. బుధవారం ఉదయం నుండి వయోలింగభేదం లేకుండా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకున్నారు. గుంపులు గుంపులుగా ఏర్పడి తమ స్నేహితులు బంధువులు ఇళ్ళకు వెళ్లి రంగుల చల్లి శుభాకాంక్షలు తెలిపారు. యువకులు విద్యార్థులు రోడ్లపై నృత్యాలు చేస్తూ సామూహికంగా ఆనందంగా సంబరాలు జరుపుకున్నారు. మధ్యాహ్నం వరకు జరిగిన హోలీ వేడుకల అనంతరం యువకులు,విద్యార్థులు సమీపంలో ఉన్న చెరువులు, బావుల వద్దకు వెళ్లి స్నానాలు చేశారు. ఇది ఇలా ఉండగా కొంతమంది రంగులు చల్లుతామంటూ బలవంతంగా డబ్బులు వసూలు చేయడం జరిగింది. మహిళలు ఎంతో ఉత్సాహంగా హోలీ సంబరాలు జరుపుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి భద్రత చర్యలు ఏర్పాటు చేసి పర్యవేక్షించారు.



## బైక్ అదుపు తప్పి వ్యక్తి మృతి

**రాజోలి సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల్ జిల్లా రాజోలి మండలం తూర్పు గార్లపడు గ్రామానికి చెందిన తెలుగు వెంకటేష్ (58) అనే మత్స్య కారుడు చేపల వ్యాపారనిమిత్తం పురుగుగ్రామాలకు వెళ్లి వస్తూ ఉంటాడు ఈ క్రమంలో మంగళవారం రాత్రి చేపల అమ్ముకుని వస్తున్న సమయంలో తూర్పు గార్లపాడు గ్రామ శివారులో ఉన్న కల్వర్టు దగ్గర అతను ప్రయాణిస్తున్న ద్విచక్ర అదుపు తప్పి పడిపోయి ఎదురుగా ఉన్న చెట్టు ఢీకొనడంతో తలకుకుడివైపు తీవ్రమైన గాయం అవడంతో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుదవారం రోజు ఉదయం మరణించినట్లు ఎస్ఐ గోకారి తెలియచేశారు మృతుడి భార్య పద్మావతి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసారు



# విధులకు డుమ్మ కొడుతున్న అధికారులు

### - వ్యవసాయ విస్తరణాధికారుల జాడ నే లేదు

**ఉండవల్లి సూర్యన్యూస్:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సంక్షేమ కోసం సంక్షేమ పథకాలు అమలు దిశగా ప్రయాణిస్తుంది.. సగటు 5000 ఎకరాలకు ఒక విస్తరణాధికారిని నియమించి విధుల నిర్వహణ అప్పగించిన ప్రభుత్వ పథకాలు రైతులకు సకాలంలో చేరడంలో విస్తరణాధికారులు పూర్తిగా విఫలమయ్యారని విమర్శలు ఉన్నాయి. జోగులాంబ గద్వాల జిల్లాలో 12 మండలాల నుంచి 97 మంది విస్తరణాధికారులు అవసరం. రెగ్యులర్ విస్తరణ అధికారులు 58 మంది 20 మంది కాంటాక్ట్ అవుట్ సోర్స్ పద్ధతిలో తీసుకున్నట్లు. మిగతా వారిని ఆత్మ పథకం ద్వారా నియామకాలు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు. అవుట్ సోర్స్ వాళ్లకు జీతాలు రాకపోవడం వలన విధులకు రాకుండా డుమ్మా కొడుతున్నారు. రెగ్యులర్ ఉద్యోగస్తులు కూడా అడిగే వారి లేరని అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో వారు ఎప్పుడు వచ్చేది ఎవరికీ తెలియని పరిస్థితి ఏర్పడింది. వ్యవసాయ. విస్తరణాధికారులు గ్రామాల్లోని పంటలను నమోదు రైతు బీమా ఈ కేవైసీ రైతు భరోసా సాగు విస్తీర్ణం ఆధార్ కార్డులు నమోదు తదితర విషయాలను పూర్తిస్థాయిలో నమోదు చేసుకొని ఉన్నత అధికారులకు నివేదిక సమర్పించాల్సిన బాధ్యత ఉన్నది. ప్రతిదీ ఆన్లైన్లో నమోదు చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వారధిగా పని చేయాల్సిన బాధ్యత ఉన్నది. నిర్లక్ష్యమూలంగా రైతుల అనేకమంది ప్రభుత్వ సంక్షేమ పథకాలు కోల్పోయి కుటుంబాలు వీధిన పడే పరిస్థితి దాపరిచాయి. రైతు భరోసా రైతు రుణమాఫీ. లెక్కల్లో చాలా తేడా ఏర్పడి చాలామంది రైతులకు రాకపోవడంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై రైతుల అసంతృప్తిగా ఉన్నారు. వ్యవసాయం పైన అవగాహన కల్పించి సాగు పద్ధతులు. పంట మార్పిడి సేంద్రియ ఎరువులు . నానో యూరియా ఎండ తీవ్రత పైన తదితరాంశాల పైన రైతులకు అవగాహన కల్పించాల్సి ఉన్నది.



ప్రతి సంవత్సరము మార్కెటింగ్ వ్యవసాయం హార్టికల్చర్ శాఖల సమన్వయంతో గ్రామాల్లోని రైతులకు గ్రామ సభ ద్వారా అవగాహన కల్పించి చైతన్యం చేయాల్సిన బాధ్యత అధికారుల పైన ప్రభుత్వాలపైన ఉన్నది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు రైతులకు అవగాహన కల్పించడంలో పూర్తిగా విఫలమైందని నిమర్శలున్నాయి. విస్తరణాధికారులు సకాలంలో రాకపోవడంతో రైతులు పని పాటలు వదిలిపెట్టి అధికారుల కోసం నిరీక్షణతో ఎదురు చూసే పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇప్పటివరకు జోగులాంబ గద్వాల జిల్లాలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులు సుమారు 58 శాతం ఉన్నట్లు ఇంకా చేయాల్సింది చాలా మంది రైతులు ఉన్నట్లు అధికారుల ద్వారా వెల్లడైంది. ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలు చేరవేసేందుకు అధికారులు పని ఎంతో తోడ్పాటు అందిస్తుంది. వ్యవసాయ విస్తరణ అధికారులు రెగ్యులర్గా లేకపోవడం వలన నేటికి సమస్యగానే మిగిలి ఉంది. గ్రామాలలోని రైతు వేదికలు ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చుపెట్ట నిర్మాణాలు చేపట్టిన అవి చూడడానికి పనికొస్తున్నాయని. వాటిలో కార్యక్రమాలు అవగాహన సదస్సులు తదితర వంటి జరపాల్సి ఉండగా వాటిని మెయింటినెన్స్ చేయడానికి కూడా నిధులు లేక దుర్భర పరిస్థితి ఏర్పడింది. కొన్ని రైతు వేదికలు శిథిలా వ్యవస్థ చేరుకున్నాయి. ప్రభుత్వ యొక్క లక్ష్యం నీరు గారి పోతుంది. నిధులు లేకపోవడం వలన తగిన సిబ్బంది లేక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అమలు గాని దుస్థితి ఏర్పడింది. అలంపూర్ మండలంలో మొత్తం ఐదు మంది విస్తరణాధికారులు ఉన్నట్లు. అందులో ముగ్గురు కాంటాక్ట్ వారు. ఇద్దరు రెగ్యులర్ వాళ్లు ఉండడంతో ఒక లాంగ్ లీవ్ పెట్టి ఒకరు డెలివరీ కోసం సెలవులో ఉన్నట్లు వ్యవసాయ అధికారి నాగార్జున రెడ్డి తెలిపారు. మనపాడు ఉండవెల్లి మండలంలో కూడా పై పరిస్థితి కొనసాగుతుంది. ఇప్పటికైనా ప్రభుత్వం ఉన్నతాధికారుల స్పందించి వేసవి కాలములో అవగాహన సదస్సులు కల్పించి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై రైతులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఎంతైనా ఉన్నది.

# పెద్దకొత్తపల్లిలో ఘనంగా హోలీ సంబరాలు

### - ఉత్సాహం నింపిన సర్పంచ్ రేణుక నాగరాజు

**పెద్దకొత్తపల్లి. సూర్యన్యూస్:** మండల కేంద్రంలో బుధవారం హోలీ పండుగను గ్రామ ప్రజలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించుకున్నారు. చిన్నా పెద్దా తేడా లేకుండా గ్రామ ప్రజలు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సంబరాల్లో పెద్దకొత్తపల్లి సర్పంచ్ బెట్టరి రేణుక నాగరాజు పాల్గొని యువతలో ఉత్సాహాన్ని నింపారు. పండుగ సందర్బంగా యువతతో కలిసి రంగులు చల్లుకుంటూ హోలీ వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ రేణుక నాగరాజు మాట్లాడుతూ హోలీ పండుగను సహజ రంగులతో జరుపుకోవాలని సూచించారు. ప్రకృతి అందించే ఔషధ గుణాలు కలిగిన సహజ రంగులను ఉపయోగించడం వల్ల ప్రజల ఆరోగ్యానికి మేలు జరుగుతుందని అన్నారు. రసాయనిక రంగులను ఉపయోగించడం వల్ల చర్మానికి, ఆరోగ్యానికి హానికరమని, అందుకే సహజ రంగులనే వినియోగించాలని సూచించారు. అలాగే పండుగల అసలు పరమార్థాన్ని ప్రజలకు తెలియజేయడం అవసరమని చెప్పారు. గ్రామంలో కామ దహన కార్యక్రమాన్ని కూడా అత్యంత వైభవంగా నిర్వహించుకున్నామని తెలిపారు. పండుగలలో ప్రజలు కలిసిమెలిసి పాల్గొనడం వలన సామాజిక ఐక్యత పెరుగుతుందని, గ్రామాల్లో ఆనంద వాతావరణం నెలకొంటుందని విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు, యువత, మహిళలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## చిరువ్యాపారులకు జీవనోపాధి కల్పించాలనీ తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేత

**వీపనగండ్ల సూర్య న్యూస్ :** వీపనగండ్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 721లో జీవనోపాధి కోసం డబ్బాలు వేసుకుని చిరు వ్యాపారాలు నిర్వహిస్తున్న వ్యాపారస్తులు తమను ఖాళీ చేయాలని జారీ చేసిన నోటీసులను రద్దు చేయాలని తాసిల్దార్‌ను కోరారు. జీవనోపాధి కోల్పోతే ఆత్మహత్యలే శరణ్యం అవుతాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వివరాల ప్రకారం, గతంలో పనిచేసిన తాసిల్దార్ ప్రభాకర్ రావు 10 సంవత్సరాల క్రితం గ్రామంలోని సుమారు 20 మంది నిరుపేదలకు బస్టాండ్ పక్కన ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూమిని చూపించి హద్దులు నిర్ణయించడంతో వారు అక్కడ డబ్బాలు ఏర్పాటు చేసుకుని చిరు వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. అప్పటి నుంచి గ్రామపంచాయతీకి రెండు సార్లు పన్నులు కూడా చెల్లించినట్లు వారు తెలిపారు. ఇటీవల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రస్తుత తాసిల్దార్ వరలక్ష్మి సర్వే నెంబర్ 721లోని 16 ఎకరాల 20 గుంటల ప్రభుత్వ భూమిలో ఆక్రమణలు జరిగినట్లు గుర్తించి, గత మూడు రోజుల క్రితం అక్కడ నివసిస్తున్న మరియు చిరు వ్యాపారాలు చేసుకునేవారికి వెంటనే స్థలాలు ఖాళీ చేయాలంటూ నోటీసులు జారీ చేశారు. కొందరు శాశ్వత నివాసాలు నిర్మించుకోగా, మరికొందరు స్థలాలను ఆక్రమించుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. అయితే తాము అక్రమంగా భూమి ఆక్రమించలేదని, అప్పటి తాసిల్దార్ ప్రభాకర్ రావు సూచనల మేరకే డబ్బాలు వేసుకుని జీవనోపాధి కొనసాగిస్తున్నామని చిరు వ్యాపారస్తులు స్పష్టం చేశారు. ఒక్కసారిగా నోటీసులు జారీ చేసి ఖాళీ చేయాలని ఆదేశిస్తే తమ కుటుంబాలు రోడ్డున పడతాయని వారు వాపోయారు. ఈ నేపథ్యంలో తమ పరిస్థితిని అధికారులు పరిగణనలోకి తీసుకుని ప్రత్యామ్నాయంగా జీవనోపాధి మార్గం కల్పించాలని, గ్రామపంచాయతీ స్థాయిలో స్థలం కేటాయించాలని వారు తాసిల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. వినతిపత్రం అందజేసిన వారిలో శేఖర్ యాదవ్, వెంగల్ రెడ్డి, రాఘవాచారి, రాముడు, అక్బర్, మౌలానా, ఎండి ఖాజా, సహదేవుడు, లక్ష్మయ్య, లలితమ్మ, కృష్ణయ్య తదితరులు ఉన్నారు.



## రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నీ ప్రారంభం



**నవాబుపేట్ సూర్య న్యూస్:** మండలంలోని పల్లెగడ్డ గ్రామంలో ఆది బసవేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని రెండు రోజులపాటు ఓపెన్ టూ ఆల్ వాలీబాల్ టోర్నీ బుధవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మాడెమోని నరసింహులు, ఎంపీడీవో జయరాం నాయక్ లు హాజరై టోర్నీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రతాప్ గ్రామ సర్పంచ్ బాలరాజ్, ఎంపీఓ భద్రూ నాయక్, నవాబుపేట మాజీ సర్పంచ్ గోపాల్ గౌడ్, కూచూర్ సర్పంచ్ సుమతిరవి, మెండే అంజయ్య, జంగయ్య, ఫయాజ్, సత్తయ్య, రాములు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## కోయిలకొండలో ఘనంగా హోలీ వేడుకలు



**కోయిలకొండ సూర్యన్యూస్** మండల కేంద్రమైన కోయిల్ కొండలో బుధవారం యువకులు, చిన్నారులు పెద్దలు అందరూ ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హోలీ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. అదేవిధంగా ఒకరికొకరు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. గ్రామానికి చెందిన యువ నాయకుడు గద్దె గూడెం నవీన్ కుమార్ హోలీ సంబరాలలో యువతతో పాల్గొని రంగులు చల్లుకుంటూ హోలీ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా యువ నాయకుడు గద్దె గూడెం నవీన్ మాట్లాడుతూ, చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తు హోలీ పండుగ అన్నారు. గ్రామంలో హోలీ పండుగ ప్రశాంత వాతావరణంలో జరిగింది. హోలీ వేడుకలలో యువకులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా శకటోత్సవం



**నవాబుపేట్ సూర్య న్యూస్:** మండలంలోని పల్లెగడ్డ ఆది బసవేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శకటోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా ఆలయం చూట్టు ఎద్దుల బండ్లు, ద్విచక్ర, త్రిచక్ర వాహనాలు, కార్లు, ట్రాక్టర్లలను ప్రదక్షిణలు చేశారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు వచ్చి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాలరాజు, ప్రతాప్, జంగయ్య, సత్తయ్య, రాములు పాల్గొన్నారు.

## అమ్రాబాద్‌లో ఘనంగా హోలీ వేడుకలు



**పదర. సూర్య న్యూస్.** అమ్రాబాద్ మండల కేంద్రంలో పరిధిలోని గ్రామాలలో బుధవారం నాడు ప్రజలు హోలీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. హోలీ పండుగ సందర్భంగా యువతి. యువకులు. మహిళలు. చిన్నా పెద్ద తేడా లేకుండా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. దీంతోపాటు నృత్యాలు గ్రామ పురవీధుల గుండా తిరిగారు చేసుకుంటూ. హోలీ పండుగ సందర్భంగా వ్యాపార వాణిజ్య సంస్థలు స్వచ్ఛందంగా మూసివేశారు. ఈ కార్యక్రమంలో అమరేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ తిప్పర్తి శ్రీనివాస్. చింతకుంట రాజు. మహానంది. శ్రీనివాస్. యుగేందర్ గౌడ్. అరవింద్. ఎల్జాల సత్యం. అంజి. తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

# గడ్డివాము దగ్ధం ఘటనపై చర్యలు తీసుకోవాలి

### - తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేసిన సర్పంచ్ చింతకింది కృష్ణమ్మ విష్ణు



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** మండల పరిధిలోని ముష్టిపల్లి గ్రామ రైతులకు నష్టం కలిగించిన గడ్డివాము దగ్ధం ఘటనపై గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి చెందిన రైతులు మిద్దె పరశురాముడు, గండు సన్నయ్య గారి పొలంలో నిల్వ ఉంచిన గడ్డివాము 28-02-2026 తేదీన గుర్తు తెలియని వ్యక్తులు తగులబెట్టడంతో పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటనతో బాధిత రైతులకు భారీ ఆర్థిక నష్టం వాటిల్లింది. రైతులు పశువుల మేత కోసం ఎంతో కష్టపడి సేకరించిన గడ్డివాము ఒక్కసారిగా అగ్నికి ఆహుతి కావడంతో వారు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఈ ఘటనపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ ముష్టిపల్లి గ్రామ సర్పంచ్ చింతకింది కృష్ణమ్మ విష్ణు, గ్రామ మాజీ సర్పంచ్ చింతకింది సింగోటం కలిసి బుధవారం తహసీల్దార్ శ్రీనివాసులకు కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ విష్ణు మాట్లాడుతూ రైతులు ఎంతో కష్టపడి పండించిన పంట అవశేషాలను భద్రపరచుకుని పశువుల మేత కోసం నిల్వ ఉంచుతారని తెలిపారు. అలాంటి గడ్డివామును గుర్తు తెలియని వ్యక్తులు దగ్ధం చేయడం చాలా బాధాకరమైన విషయం అని అన్నారు. ఈ ఘటన వల్ల రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని, రైతుల జీవనాధారంపై ప్రభావం పడిందని పేర్కొన్నారు. ఇలాంటి సంఘటనలు గ్రామాల్లో రైతుల మనోభావాలను దెబ్బతీస్తాయని, కాబట్టి ఈ ఘటనపై అధికారులు వెంటనే విచారణ జరిపి దోషులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌ను కోరినట్లు తెలిపారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తరఫున పరిహారం అందించాలని కూడా విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. గ్రామ మాజీ సర్పంచ్ చింతకింది సింగోటం మాట్లాడుతూ రైతులకు నష్టం కలిగించే ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా గ్రామాల్లో అప్రమత్త చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. రైతుల కష్టాన్ని గౌరవిస్తూ వారికి తగిన న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గ్రామస్తులు, బాధిత రైతులు మరియు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నియంత్రణకు కృషి చేద్దాం

### - జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ప్యారా లీగల్ వాలంటరీ : ఏ.రూపిక



**దామరగిద్ద సూర్య న్యూస్ :** బాల్య వివాహాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ప్యారా లీగల్ వాలంటరీ రూపిక అన్నారు. మండలపరిధిలోని నర్సాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం దగ్గర జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు బాల్య వివాహలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ వివాహానికి చట్టబద్ధమైన వయసు అమ్మా యిలకు 18 సంవత్సరాలు, అబ్బాయిలకు 21 సంవత్స రాలు నిండిన తర్వాత మాత్రమే వివాహం చేయాలని సూచించారు. ఈ వయసు రాకముందే పెళ్లి చేసుకోవడం చట్ట విరుద్ధం, సురక్షితం కాదని, ఇది అనేక సమస్యలైన మానసిక, శారీరిక ఆరోగ్యం కలలను సాకారం చేసుకోలేకపో వడం, నిరక్షరాస్యత నిరుద్యోగం పెరిగిపోవడం, కేరీర్ అంశాలు తగ్గి పోవడం లాంటి సమస్యలకు దారి తీయవచ్చునని అన్నారు. గ్రామంలోని పిల్లలు ఎవరైన చట్టబద్ధ వయసు రాకముందు పెళ్లికి ప్రయత్నిస్తున్నారని మీకు తెలిస్తే దయచేసి గళం విప్పండి మీరు సమాచారం తెలియజేయాలని అనుకుంటే చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్ 1098 కు ఫోన్ చేయాలన్నారు. మన మందరం కలిసి నారాయణపేటను బాల్య వివాహరహిత జిల్లాగా మార్చగలమన్నారు. అబ్బాయి అమ్మా యిలు బాగా చదువుకొని పెద్ద కలలు కని సంతోషంగా, ఆత్మవిశ్వాసంతో జీవించే జిల్లాగా మారుద్దాం అని వారు చెప్పడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ రాజు, నారాయణ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# దేవాదాయ శాఖ భూములపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలి

### - నారాయణపేట సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి. వెంకటేష్



**మరికల్ సూర్యన్యూస్:** మండల కేంద్రంలో గల ప్రభుత్వ దేవదాయశాఖ భూములపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలని నారాయణపేట జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు పి వెంకటేష్ ప్రభుత్వ అధికారులకు డిమాండ్ చేశారు. బుధవారం మరికల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభు త్వం పాలనలో కొందరు రాజకీయ నాయకులు మరికల్ మండల కేంద్రంలో గల సర్వే నెంబర్ 212, 215 , గల ప్రభుత్వ దేవదాయశాఖ సంబంధించిన భూముల్లో కొందరు రాజకీయ నాయకులు దేవదాయ శాఖ భూములను కబ్జా చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. 2016 సంవత్సరంలో కొందరి పేరుమీద డాక్యుమెంట్లను సృష్టించడం జరిగిందన్నారు. అట్టి భూమి కొనుగోల వారసత్వమా అని అధికారులను ప్రశ్నించారు. జిల్లా అధికారులు మండల అధికారులు 2023 అట్టి వారిపై అట్టి భూములను రిజిస్ట్రేషన్ చేసుకోవడం ఎంతవరకు సమంజసమన్నారు. మరికల్ మండల కేంద్రంలో గల తొలబండ పైన దేవుడిని విగ్రహం పెట్టి పూజలు కూడా చేశారని ఆయన వివరించారు. దేవుడిని మరిచి అట్టి తోళ్ల బండను కబ్జా చేసుకో వడం ఎంతవరకు సమంజసమన్నారు అట్టి భూమి కి సంబంధించిన డాక్యుమెంట్లు రికార్డులు ప్రతి కాగితం మాదగ్గర కలదు అన్నారు. సంబంధించిన అధికారులు మరికల్ మండల కేంద్రంలో గల సంబంధించిన భూములను సర్వే చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా మరికల్ మండల కేంద్రంలో గల ధర్మన్న కుంట చెరువు,కనకల చెరువు, భూముల పై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలన్నారు. ఇట్టి భూములపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టకపోతే ఇట్టి భూములలో ఎర్రజెండా పాతుతమన్నారు. మరికల్ గ్రామంలో గలఅర్హులైన నిరుపేదలకు అందజేయడం జరుగుతుం దన్నారు. ఇట్టి భూములపై మండల అధికారులు కంచె ఏర్పాటు చేయాలన్నారు. ఈ విషయంపై మరికల్ మండల తాసిల్దార్ రామకోటిని సిపిఐ నాయకులు మాట్లాడగా అట్టి భూములపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించిపూర్తిస్థాయిలో కంచెను ఏర్పాటు చేస్తామనిఆయన వివరించారు.

## మండల వ్యాప్తంగా హోలీ వేడుకలు



**నవాబుపేట్ సూర్య న్యూస్:** మండల వ్యాప్తంగా హోలీ సంబరాలు తాకాయి. బుధవారం హోలీ పండుగ సందర్భంగా మండల కేంద్రంలో, వివిధ గ్రామాలలో సర్పంచులు, మహిళలు, యువకులు, చిన్నారులు, నాయకులు ప్రధాన కూడళ్ల దగ్గరికి చేరుకొని బ్యాండ్ వాయిద్యాలతో నృత్యాలు చేస్తూ రంగులు పూసుకుంటూ సందడిగా గరిపారు. ఈ వేడుకలలో వివిధ గ్రామాల సర్పంచులు, పలు పార్టీల నాయకులు, మహిళలు, యువకులు, చిన్నారులు పాల్గొన్నారు.

## ఆరోగ్యం కోసం వాకింగ్- ఆనందం కోసం హోలీ




**అచ్చంపేట సూర్యన్యూస్:** అచ్చంపేట పట్టణంలో బుధవారం హోలీ సందర్భంగా పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియం అధ్యక్షులు రమేష్. ప్రధాన కార్యదర్శి ప్రమోద్ పటేల్ .కోశాధికారి శ్రీనివాసులు .వారి ఆధ్వర్యంలో హోలీ పండుగ కొలహలంగా మారింది. అచ్చంపేట వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హోలీ వేడుకలు అత్యంత ఉత్సాహంగా జరిగాయి. వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఈ వేడుకల్లో పాల్గొని సందడి చేశారు. ఈ కార్యక్రమంలో. లక్ష్మీకాంత్. ఇట్టే వెంకటేష్. వలిశెట్టి రమేష్. శంకర్ . శ్రీకాంత్. పీట్ల ప్రభాకర్. వాడపల్లి రామకృష్ణ. జానపాటి రవి. కప్పల రాంబాబు. చందు నాయక్. రాముల నాయక్. భగీరనాథ్. వేణు. నిరంజన్. రాము మెకానిక్. కూన ప్రకాష్. నాగేష్. గణేష్. వాడపల్లి వెంకటేష్. వెంకన్న. తెలకపల్లి సత్తి. నిత్యం ఆరోగ్యం కోసం శ్రమించే వాకర్స్, హోలీ పండుగ వేళ అందరం ఆనందంగా ఉండాలని ఐక్యతను చాటారు.

## అంబరానంటిన హోలీ సంబరాలు



**కల్వకుర్తి సూర్యన్యూస్:** కల్వకుర్తి పట్టణంలో హోలీ సంబరాలు అంబరానంటాయి. బుధవారం కల్వకుర్తి పట్టణంలోని సుభాష్ నగర్ కాలనీలో కాలనీ ప్రజలు, మహిళలు, చిన్నారులు హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఒకరికొకరు రంగులు పూసుకుంటూ డ్యాన్సులు చేస్తూ ఉత్సాహంగా హోలీ పండగ నిర్వహించారు, కుల మతాలకు అతీతంగా స్వచ్ఛందంగా మహిళలు చిన్నారులు పెద్ద సంఖ్యలో హాజరై హోలీ సంబరాలు నిర్వహించారు, కాలనీ ప్రజలు రంగుల మయంలో మునిగి తేలారు, ఈ కార్యక్రమంలో కాలనీ ప్రజలు, చిన్నారులు, తదితరులు ఉన్నారు.

## నూతన కలెక్టర్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన సరిత తిరుపతయ్య



**గద్వాల్ సూర్యన్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా నూతన కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ని గద్వాల కలెక్టరేట్ నందు మర్యాద పూర్వకంగా కలిసి గద్వాల జిల్లా సమస్యలు నియోజకవర్గం ప్రస్తుత పరిస్థితి గురించి కలెక్టర్ కి వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ జిల్లా ప్రజలకు అందుబాటులో ఉంటు గద్వాల జిల్లా అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, సర్పంచులు, ఉప సర్పంచులు, సీనియర్ నాయకులు తదితరులు ఉన్నారు.

## అవుట్ స్టోర్స్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం



**సూర్య ఉండవల్లి న్యూస్ :** విద్యుత్తు మీటర్ రీడింగ్ యూనియన్ ఆధ్వర్యంలో తమ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలనే స్థానిక ఎమ్మెల్యే విజయుడుకి వినతిపత్రం అందజేశారు. బుధవారం అల్లంపూర్ నియోజకవర్గం లోని విద్యుత్ మీటర్ రీడింగ్ యూనియన్ నాయకత్వంలో తమ సమస్యలను పరిష్కరించేందుకు ఎమ్మెల్యే స్వగ్రామ్ కి వెళ్లి తమ సమస్యలపై డిమాండ్ల పైన ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కరించాలని వారు కోరారు. టీజీఎస్పీడీసీఎల్ లో కనీస వేతనాలు ఇవ్వాలని శాశ్వత ఉద్యోగులుగా గుర్తించి నేరుగా ఖాతాలో జమ ఏవిధంగా చూడాలని వారు కోరారు. ఈ సందర్భంగా మీటర్స్ లీడర్స్ యూనియన్ నాయకులు శేషన్న మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి రథోత్సవం

- భారీ సంఖ్యలో పాల్గొన్న భక్తులు
- ఆకట్టుకున్న శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి నాటకం
- నేడు అంతర్ రాష్ట్ర బండలాగుడు పోటీలు



**ఉప్పునుంతల, సూర్యన్యూస్:** ఉప్పునుంతల మండలంలోని మామిళ్లపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం తెల్లవారుజామున రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో నిండిన వాతావరణంలో వేలాది మంది భక్తులు రథాన్ని లాగుతూ తమ భక్తిని చాటుకున్నారు. "ఓం శ్రీ లక్ష్మీనరసింహాయ నమః" నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. రథోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించగా, గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళలు, యువత పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా మామిళ్లపల్లి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ భజన బృందం ఆధ్వర్యంలో ప్రదర్శించిన శ్రీ చెన్నకేశవ స్వామి నాటకం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.



నాటక ప్రదర్శనలో కళాకారులు అద్భుతంగా నటించి ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ వేముల నరసింహారావు, గ్రామ సర్పంచ్ ముకురాల మోహన్ గౌడ్, ఉప సర్పంచ్ పానం సైదులు, పాలకమండలి సభ్యులు చలమల గణేష్ గౌడ్, బుధగం శ్రీనివాస్ గౌడ్, ఎలుక స్వరూప సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 94వ రోజుకు చేరిన ఎర్రవల్లి నిరాహార దీక్షలు

**చారకొండ,సూర్యన్యూస్:** ఎర్రవల్లి రిజర్వాయర్ నిర్మించడం వలన ఎఱ్రవల్లి, ఎర్రవల్లి తండా గ్రామాలు ముంపుకు గురి కాకుండా, జలసామర్థ్యం తగ్గించి మాకు న్యాయం చేయాలని చేస్తున్న రిలే నిరాహార దీక్షలు బుధవారం నాటికి 94వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ముంపు బాధితులు మాట్లాడుతూ ఎర్రవల్లి ప్రజలు పస్తులు ఉండి మూడు నెలల నుండి భూపొరటం చేస్తున్న ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని, ఎన్ని అడ్డంకులు వచ్చినా నిరాహార దీక్షలు కొనసాగిస్తామని న్యాయం జరిగే వరకు దీక్షలు కొనసాగుతాయని, ముక్కుముడిగా ఎర్రవల్లి, ఎర్రవల్లితండా ప్రజలు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో ముంపు బాధితులు పాల్గొన్నారు.



## ప్రకృతి వ్యవసాయం, నానో యూరియా, అధిక దిగుబడిని ఇచ్చే సన్న రకాలపై కెపాసిటీ బిల్డింగ్ శిక్షణ

- రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై స్పష్టమైన అవగాహన మండల వ్యవసాయ అధికారి శ్రీలత



**దరూర్ సూర్యన్యూస్:** మండలపరిధిలోని నీలహళ్ళు గ్రామంలో రైతుల కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహజ వ్యవసాయం, ప్రకృతి వ్యవసాయం, నానో యూరియా వినియోగం, మరియు అధిక దిగుబడి ఇచ్చే సన్న రకాలపై నిపుణులు సమగ్ర వివరాలు అందించారు. వ్యవసాయ శాఖ అధికారి శ్రీలత మాట్లాడుతూ సహజ వ్యవసాయం ద్వారా ఖర్చులు తగ్గించి నేల ఆరోగ్యం కాపాడుకోవచ్చని తెలిపారు. రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గిస్తూ నానో యూరియా వాడకంవల్ల తక్కువ పరిమాణంలోనే అధిక ఫలితాలు పొందవచ్చని వివరించారు. అంతేకాకుండా ఎగుమతి లక్ష్యంగా అధిక దిగుబడి ఇచ్చే వడ్లు సన్న రకాల సాగుపై రైతులకు ప్రత్యేక సూచనలు అందించారు. ఈ రకాల బియ్యం అంతర్జాతీయ మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉన్నందున రైతులు లాభాలు పొందే అవకాశముందని తెలిపారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ అవగాహన సదస్సు రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై స్పష్టమైన అవగాహన కల్పించడంలో ముఖ్య పాత్ర పోషించింది.

# మైనర్లు వాహనాలు నడిపితే చట్టప్రకారం కఠిన చర్యలు

## -ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** జిల్లాలో మైనర్‌లు వాహనాలు నడపడం పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ ట్రాఫిక్ ఎస్ఐ శ్రీ కృష్ణ చైతన్య హెచ్చరించారు మైనర్లు వాహనాలు నడిపితే రోడ్డు ప్రమాదాలు జరుగుతాయని, మైనర్లు వాహనాలు నడుపుతూ త్రిబుల్ రైడింగ్ నేపథ్యంలో మైనర్ డ్రైవింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండక ముందే ద్విచక్ర వాహనాలు లేదా నాలుగు చక్రాల వాహనాలు నడపడం చట్ట విరుద్ధమని స్పష్టం చేశారు. మైనర్‌లు వాహనాలు నడిపితే కేవలం వారిపైనే కాకుండా తల్లిదండ్రులు, వాహన యజమానులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మోటార్ వాహనాల చట్టం ప్రకారం మైనర్ వాహనం నడిపితే వాహన యజమానికి భారీ జరిమానా విధించబడుతుంది. సంబంధిత తల్లిదండ్రులు/గార్డియన్లపై కేసులు నమోదు చేయబడతాయి. వాహన రిజిస్ట్రేషన్ రద్దు చేయడం వంటి చర్యలు తీసుకునే అవకాశం ఉంది. మైనర్‌కు డ్రైవింగ్ లైసెన్స్ పొందడంపై నిర్దిష్ట కాలం పాటు అనర్హత విధించబడుతుంది. యువత తాత్కాలిక ఉత్సాహంతో, సరైన అనుభవం లేకుండా వాహనాలు నడపడం, త్రిబుల్ రైడింగ్ లో రాష్ గా వాహనాలు నడపడం వల్ల ప్రాణ నష్టం, తీవ్ర గాయాలు సంభవించే ప్రమాదం ఉందని ఎస్ఐ పేర్కొన్నారు. రోడ్డు భద్రత అందరి బాధ్యత అని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు వాహనాలు ఇవ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, మైనర్ డ్రైవింగ్‌ను ప్రోత్సహించకూడదని విజ్ఞప్తి చేశారు. పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు కూడా విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని కోరారు. జిల్లాలో మైనర్ డ్రైవింగ్‌పై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి తనిఖీలు చేపడతామని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య స్పష్టం చేశారు

## బీసీ కార్పొరేటర్లకు ఫ్లోర్ లీడర్‌గా అవకాశమివ్వాలి : బీసీ సంఘం డిమాండ్



**మహబూబ్‌నగర్ సూర్య న్యూస్:** బీసీ మేధావుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం సమావేశం నిర్వహిం చారు. బీసీ సంఘు ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ మాట్లాడుతూ, మహబూబ్నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో అత్యధిక శాతం బీసీ కార్పొరేషన్‌లో టిఆర్ఎస్ మరియు బిజెపి పార్టీలలో కూడా కార్పోరేటర్లు గెలవడం జరిగింది .పార్టీ అధ్యక్షులు ఆయా పార్టీల సంబంధించిన అధ్యక్ష కార్యదర్శులు బిజెపిలో గెలుపొందిన అత్యధిక కార్పోరేటర్లు బీసీలు వారికి ఫ్లోర్ లీడర్లుగా అవకాశం ఇవ్వడం ఇది పార్టీల యొక్క కర్తవ్యం అన్నారు.నలభై రెండు శాతం బీసీలకు ఇవ్వాలని అన్ని పార్టీలు డిమాండ్ చేశాయి.ప్రజలు అన్ని పార్టీల వారికి బీసీల పట్ల ఎంత ప్రేమ ఎంత గౌరవం ఉందో తెలుస్తుందన్నారు.బీసీ మేధావుల సంఘం పక్షాన అధ్యక్ష ప్రధాన కార్యదర్శి పాండురంగం ,ఎన్ ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలియజేశారు .ఈ కార్యక్రమంలో బీసీ మేధావుల సంఘం సభ్యులు శంభు లింగం ,మల్లికార్జున్, సుదర్శన్ ,రాజు గౌడ్ ,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత చదువుల పైన దృష్టి సారించాలి : షి టీమ్ పోలీసులు




**మద్దూరు సూర్యన్యూస్:** జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఉమ్మడి మద్దూరు మండలం నిడ్జింత గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో బుధవారము రోజు షీటీమ్ పోలీసులు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గుడ్ టచ్ – బ్యాడ్ టచ్, మహిళల రక్షణకు సంబంధించిన చట్టాలు, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ వంటి సమస్యలపై వివరించారు. అలాగే అధికంగా చెరవని వినియోగించడం వల్ల కలిగే అనర్థాలు, సోషల్ మీడియా దుర్వినియోగం వల్ల ఎదురయ్యే ప్రమాదాల గురించి అవగాహన కల్పించారు. విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండి ఉన్నత చదువులపై దృష్టి సారించాలని సూచించారు. అమ్మాయిలు ఏదైనా వేధింపులకు గురైతే నిర్భయంగా పోలీసులకు షి టీమ్ నంబరుకు 87136703988కి ఫిర్యాదు చేయాలని, ఫిర్యాదు చేసిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ సందర్భంగా షీ టీమ్ కానిస్టేబుల్ బాలరాజు మాట్లాడుతూ విద్యార్థులు తమ భద్రతపై అప్రమత్తంగా ఉండాలని, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులతో ఏ సమస్యనైనా పంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, షీ టీమ్ పోలీసులు జ్యోతి, కవిత మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ



**మాగనూర్ సూర్యన్యూస్:** ఇటీవల బండ్లగూడ నాగోల్ వాటర్ బోర్డు సెంటర్ లో జరిగిన అస్మితకేల్లో ఇండియా రాష్ట్ర స్థాయి మహిళల సైక్లింగ్ పోటీలలో జరిగాయి.అందులో దాదాపు 272 మంది సైకిల్ రైడర్స్ పాల్గొన్నారు. అందులో భాగంగా మండలంలోని నేరెడగం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కే శివలక్ష్మి, యు. చందన ,చంద్రకళ ,డి. కీర్తి, పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ సాధించారు. ఆనంతరం బుధవారం జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి.గోపాలం ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేష్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్నికి దోహదపడతాయన్నారు. చదువుతోపాటు క్రీడల్లో అందించడం రాణించాలన్నారు. ముఖ్యంగా బి గోపాలం రిటర్మెంట్ తర్వాత కూడా క్రీడలకు పట్ల సేవలందించడంఅభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పిడి శ్రీవాణి, ఉపాధ్యాయులు రామ్మోహన్, శ్రీనివాసులు దుబ్బన్న, బలరాం ,సౌమ్య, రత్నమాల, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ: అయిజ శ్రీ చైతన్య పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం



**ఐజ సూర్య న్యూస్ :** స్థానిక శ్రీ చైతన్య ఉన్నత పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలను అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్రల్లో ఒదిగిపోయి, తోటి విద్యార్థులకు ఆసక్తికరంగా పాఠాలు బోధించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు వివిధ ప్రభుత్వ ఉన్నతాధికారుల పాత్రలను పోషించి పరిపాలనా దక్షతను చాటారు. జిల్లా కలెక్టర్‌గా బి. సౌమ్య, జిల్లా విద్యాశాఖాధికారిగా రవీంద్ర, మండల విద్యాశాఖాధికారిగా త్రివేణి, పాఠశాల నిర్వాహకుడిగా మునవర్, ప్రధానోపాధ్యాయురా లిగా జ్యోతి బాధ్యతలు నిర్వహించగా, మిగిలిన విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తరగతుల్లో పాఠాలు బోధించి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ బోధనా కార్యక్రమంలో సుచరిత, నీలాంబరి, వాణి, అరవింద్, నంద వర్ధన్, జుబేరియా, కార్తీక్, తిరుమలేష్, యుగేందర్, శివకృష్ణ, త్రివేణి, కీర్తి, స్వాతి, ఐశ్వర్య, వరుణ్, లీల, ఉమా, మధు శ్రీకాంత్, అవినాష్, తరుణ్ కుమార్, ఉల్లిగప్ప, వంశీశ్వర్, దీక్షిత్, ఊహ, ఎస్ దని, రక్షిత, ధరంజి తదితరులు ఉపాధ్యాయులుగా పాల్గొన్నారు. అలాగే వ్యాయామ ఉపాధ్యాయులుగా శివకృష్ణ, శ్రీకాంత్, శివరాజు బాధ్యతలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకులు మల్లికార్జున్ మరియు ప్రధానోపాధ్యాయురాలు సుజాత మాట్లాడుతూ విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను, బాధ్యతాయుత ప్రవర్తనను పెంపొందించేందుకే ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయ వృత్తిలోని గొప్పతనాన్ని విద్యార్థులు స్వయంగా అనుభవపూర్వకంగా తెలుసుకోవడం సంతోషకరమన్నారు. పాఠాలను చక్కగా బోధించిన నూతన ఉపాధ్యాయులను వారు ప్రత్యేకంగా అభినందించి ప్రోత్సహించారు.

## ఐజలో కాంగ్రెస్ కౌన్సిలర్ల ఘన సన్మానం: ఉత్సాహంగా పాల్గొన్న పార్టీ శ్రేణులు



**ఐజ సూర్య న్యూస్:** స్థానిక మున్సిపాలిటీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లను బుధవారం ఐజ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఉత్తనూరు జయన్న ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సన్మాన వేదికపై గెలుపొందిన ఏడుగురు కౌన్సిలర్లు మాస్టర్ షేక్షావలి ఆచారి, మద్దిలేటి, మహబూబ్ పాషా, సంతోషమ్మ మైనర్ బాబు, సులోచనమ్మ, చిన్నికృష్ణ, యుగంధర్‌లతో పాటు కౌన్సిలర్ అభ్యర్థులు జ్యోతి, గాయత్రిలను పార్టీ శ్రేణులు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప, మాజీ ఎంపీపీ ప్రకాష్ గౌడ్, సీనియర్ నాయకులు లక్ష్మీకాంతరావు, సింగిల్ విండో చైర్మన్ పోతుల మధుసూదన్ రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ సంకాపురం రాముడు, మధుసూదన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి పులికల్ హనుమంతు పాల్గొన్నారు. వారితో పాటు లీగల్ సెల్ అధ్యక్షుడు సురేష్, సీనియర్ నాయకులు ఆర్.శ్రీధర్, బూమ్ పురం నరసింహారెడ్డి, తిప్పన్న, సురేంద్ర స్వామి, మాజీ కౌన్సిలర్లు గిత్తల దేవరాజు, రాజు నారాయణ, ఆంజనేయులు, దేవేందర్, బసవరాజు, ఎక్లాస్పురం రాజు, తిమ్మారెడ్డి, భాస్కర్ గౌడ్, మల్లికార్జున్, సూర్యచంద్ర, కురువ వీరేష్, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, పెద్ద ఎత్తున కార్యకర్తలు హాజరై విజయోత్సవాన్ని జరుపుకున్నారు.

## సైబర్ జాగ్రుకత దివాస్-జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు




**గద్వాల్ సూర్య న్యూస్ :** సైబర్ నేరాల నుండి విముక్తి కల్పించడానికి తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ ఏర్పాటు చేసిన సైబర్ సెక్యూరిటీ బ్యూరో ద్వారా సైబర్ జాగ్రుకత దివాస్, ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ పేరుతో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలను చైతన్య పరచడం జరుగుతుందని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు తెలియజేశారు. మార్చి నెల మొదటి బుధ వారాన్ని దృష్టిలో ఉంచుకొని జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లలో సైబర్ జాగ్రుకత దివాస్ పేరుతో ఆన్లైన్ మోసాల గురించి అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. సైబర్ నేరాలు అనేవి ఈ రోజుల్లో ప్రతి ఒక్కరు ఎదురుకుంటున్న సమస్య అని, సైబర్ నేరాల నుండి బయటపడాలంటే అవగాహన ముఖ్యం అన్నారు. ఈజీ మని కి అలవాటు పడి, అత్యాశకు పోయి సైబర్ నేరగాళ్లు పన్నిన వలలో పడవద్దని, ఈజీ మని అంటే మోసం అని గుర్తించాలని అన్నారు. సైబర్ నేరాలకు గురిఅవుతున్న వారిలో విధ్యావంతులే అధికం అని, మల్టీ లెవెల్ మార్కెటింగ్, నకిలీ ట్రేడింగ్, పార్ట్‌టైమ్ ఉద్యోగాల, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, డిజిటల్ అరెస్ట్ వంటి ఆన్లైన్ మోసాల పట్ల అవగాహ కలిగి ఉండాలని, మొదట డబ్బులు వస్తున్నట్లు ఆశ చూపించి, ఆతర్వాత ఆన్లైన్ మోసాలకు పాల్పడతారని గుర్తించాలన్నారు. అమాయక ప్రజల బలహీనతే, సైబర్‌నేరగాళ్లు బలంగా వివిధ రకాల సైబర్ మోసాలకు పాల్పడుతున్నారన్నారు. ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్సీ అందుబాటులోకి వచ్చిన ఈ రోజుల్లో టెక్నాలజీని వాడుకొని మరిన్ని సైబర్ మోసాలు చేయడానికి అవకాశం ఉందని, సైబర్ నేరాల గురించి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి, అప్రమత్తంగా ఉన్నప్పుడే సైబర్ నేరాలను కట్టడి చేయవచ్చు అన్నారు. డిజిటల్ అరెస్ట్ అంటే ఎవ్వరూ బయపడాల్సిన అవసరం లేదని, అసలు డిజిటల్ అరెస్ట్ ఉండదని అన్నారు. ఆన్లైన్ లో అపరిచిత్తులతో పరిచయాలకు దూరంగా ఉండాలని, తెలియని లింక్స్, ఎ.పి.కె. ఫిల్స్ ఓపెన్ చేసి మోసపోవద్దని అన్నారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురి అయినట్లైతే వెంటనే (గోల్డెన్ అవర్)/48 గంటలలోపు 1930 కు కాల్ చేసి గాని, యన్.సి.ఆర్.బి. (https://www.cybercrime.gov.in) పోర్టల్ నందు కాంప్లయింట్ నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి4సి సిబ్బంది, అన్ని పోలీస్ స్టేషన్ల సైబర్ వారియర్స్, యువత, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో శాంతి భద్రత పరిరక్షణలో సర్పంచుల పాత్ర కీలకం మరికల్ సీఐ భగవంత్ రెడ్డి



**మరికల్ సూర్య న్యూస్:** బుధవారం రోజు మరికల్ పోలీస్ స్టేషన్‌లో సర్పంచులు, గ్రామ పెద్దలు, పూజారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి సర్కిల్ ఇన్స్పెక్టర్ భగవంత్ రెడ్డి.ఎస్సై రాములు హాజరై గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణలో సర్పంచుల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని మరియు కొత్త వ్యక్తులు ఎవరైనా వచ్చిన షెల్టర్ తీసుకున్న వారి సమాచారం ఇవ్వాలని సూచించారు.ఇటీవల కొన్ని గ్రామాల్లోని దేవాలయాల్లో చోటుచేసుకుంటున్న వరుస దొంగతనాల నేపథ్యంలో గ్రామ భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. సైబర్ నేరాల నివారణ, మత్తు పదార్థాలకు దూరంగా ఉండడం, సీసీ కెమెరాల వినియోగం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. గ్రామాల్లో అప్రమత్తత పెంపొందించడం ద్వారా నేరాలను సమర్థవంతంగా అరికట్టవచ్చని పోలీస్ అధికారులు తెలిపారు. గ్రామ దేవాలయాలు మన ఆధ్యాత్మిక సంపద అని, వాటి రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని సీఐ భగవంత్ రెడ్డి, ఎస్సై రాములు పేర్కొన్నారు. దేవాలయాల్లో జరుగుతున్న చోరీలను నివారించేందుకు గ్రామస్థులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. రాత్రి వేళల్లో అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచాలని, ఏవైనా అనుమానాస్పద పరిస్థితులు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. సమావేశంలో తీసుకున్న ముఖ్య నిర్ణయాలు: దేవాలయాల వద్ద నిరంతర నిఘా కోసం ప్రత్యేక గ్రామ వాలంటీర్ల నియామకం. అపరిచిత వ్యక్తుల కదలికలపై గ్రామస్థులు అప్రమత్తంగా ఉండటం. పోలీసు శాఖ సూచించిన భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించడం. దేవాలయాల వద్ద సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి, పటిష్టమైన లాకింగ్ వ్యవస్థ అమలు చేయడం. గ్రామ సంపదను, ఆధ్యాత్మిక వారసత్వాన్ని కాపాడుకోవడానికి ప్రతి గ్రామస్థుడు సహకరించాలని సమావేశంలో పెద్దలు పిలుపునిచ్చారు. ఈ నిర్ణయాలకు మద్దతుగా సర్పంచులు, గ్రామ పెద్దలు సంతకాలు చేసి తమ సమ్మతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు.పెద్దలు. పూజారులు.యువత తదితరులు పాల్గొన్నారు.

# తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి తీరు మార్చుకోవాలి

- బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్లపై వివక్ష తగ్గదు
- కాంగ్రెస్ పార్టీలో ఉన్న సర్పంచులకు మాత్రమే ఎమ్మెల్యేవా? మండల పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి





**బషీరాబాద్ మేజర్ న్యూస్ మార్చ్ 04):** బషీరాబాద్ మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో టిఆర్ఎస్ సర్పంచులు మండల పార్టీ అధ్యక్షులు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు సర్పంచ్లు మాట్లాడుతూ తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ సర్పంచులపై సవతి తల్లి ప్రేమ చూపించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలతోపాటు అన్ని గ్రామాలకు ఎనర్జీస్ నిధుల కోత ఎందుకు చేస్తున్నారో అని ప్రశ్నించారు. గతంలో పరిపాలించిన మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి గానీ పట్నం మహేందర్ రెడ్డి, ఎం నారాయణ రావు కావచ్చు ఇతర నాయకులు పరిపాలన చేసిన అందరూ కూడా ప్రతి గ్రామం మీద ఏ సర్పంచ్ మీద ఏ పార్టీ మీద కానీ వివక్ష చూపలేదు. అన్ని గ్రామాలు సమాన అభివృద్ధి లక్ష్యంగా పనిచేశారు. మరి ఈ రోజు టిఆర్ఎస్ పార్టీలో ఉన్న సర్పంచులపై వివక్ష తగదు అన్ని గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే తాండూర్ నియోజకవర్గం అభివృద్ధి చెందుతుంది అని విమర్శించారు. ముందు మీరు ఇచ్చినటువంటి ఆరు గారంటీలో మీద ఆరాటపడండి ప్రజలకు రైతుబంధు నిధులు విడుదల చేయండి డిఎంఎఫ్ నిధులు ఇచ్చి అన్ని గ్రామాలు అభివృద్ధి చేసే విధంగా చూడండి వచ్చేనిధులకు గ్రామాలకు కూతబెట్టి నిధులు దారి మళ్లించి గ్రామాలు అభివృద్ధిని అడ్డుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. దీనికి ప్రజలు రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి మనోహర్ రెడ్డి, తగ్గిన గుణపాఠం చెబుతారు తస్మా జాగ్రత్త ఇలానే కొనసాగితే గ్రామాల్లో తిరగనివ్వం అడుగడుగున ప్రశ్నిస్తాం ప్రజలకు అభివృద్ధిపై చైతన్య పరుస్తాం. ఎంపీటీసీ జడ్పిటిసి స్థానాలు మావే తాడోపేడో తేల్చుకుందాం అభివృద్ధి చేసుకుందాం. అని అన్నారు. అదేవిధంగా మండల పరిధిలోని 20 గ్రామాలకు మాత్రమే నిధులు కేటాయించి 19 గ్రామాలపై వచ్చే నిధులను అడ్డుకోవడం ఎంతవరకు సమంజసం ఆలోచన చేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రవీందర్ సింగ్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఉప సర్పంచ్ అబ్దుల్ రజాక్, మాజీ ఎంపిటిసి నాగేంద్రయ్య, సర్పంచులు పాండురంగారెడ్డి, రామ్ శెట్టి, నగేష్, నరేందర్ రెడ్డి, వీరయ్య, శ్రీనివాస్, గిరిజ, కృష్ణ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# 99 రోజుల ఆరోగ్య కార్యక్రమం

- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి. స్వర్ణకుమారి



**వికారాబాద్, మేజర్ న్యూస్ (మార్చి 04):** రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం చేపడుతున్న 99 రోజుల ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా వికారాబాద్ జిల్లాలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించే లక్ష్యంతో నాలుగు దశలలో 99 రోజుల ఆరోగ్య కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి స్వర్ణకుమారి పత్రికా ప్రకటనలో తెలిపారు. మార్చి 6వ తేదీ నుండి 99 రోజులపాటు మాతృ మరియు శిశు ఆరోగ్య సేవల కొరకు జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి గైనకాలజిస్టుల ద్వారా ఎనీమియా స్క్రీనింగ్, అధిక ప్రమాదకర లక్షణాలు గల గర్భిణీల గుర్తింపు, సర్వేకల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు, చిన్నపిల్లలకు పూర్తి వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం అమలు, విటమిన్ ఏ ద్రావణం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.యువతలో పరీక్షల ఒత్తిడి నిర్వహణకు కౌన్సిలింగ్ నిర్వహించడం, మధుమేహం, రక్తపోటు వంటి దీర్ఘకాలిక వ్యాధుల నిర్ధారణ పరీక్షలు మరియు చికిత్సలు అందించడం, వృద్ధుల ఆరోగ్య పరిరక్షణ కోసం జెరియాట్రిక్ క్యాంపులు నిర్వహిస్తామని తెలిపారు. రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులకు ఆర్ బి ఎస్ కే టీముల ద్వారా స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అంగన్వాడీ టీచర్లు, స్వయం సహాయక సంఘాల మహిళలు మరియు ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేసి విస్తృతంగా గ్రామాలలో పట్టణాలలో అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని అందరు స్వయం సహాయక సంఘాల మహిళలకు ప్రభుత్వం నిర్దేశించిన మేరకు 30 రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి హెల్త్ ప్రొఫైల్ తయారు చేయడం జరుగుతుందని తెలిపారు. అన్ని ప్రభుత్వాసుపత్రులను ఇండియన్ పబ్లిక్ హెల్త్ స్టాండర్డ్స్ ప్రకారం నిర్వహించేలా జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు.

# సేవ్ ఆర్యన్స్" కోసం విజ్ఞాన భారతి కళాశాల (VBIT)లో క్రౌడ్ ఫండింగ్

- చిన్నారి ప్రాణం కోసం ముందుకొచ్చిన ఏనుగు సుదర్శన్ రెడ్డి
- మన చిన్న సహాయం ఒక చిన్నారి జీవితానికి పునర్జన్మ
- ఒక రూపాయి చిన్నది కాదు... అది ఒక ప్రాణానికి శ్వాస కావచ్చు
- ప్రాణం కోసం పోరాడుతున్న చిన్నారి అతని ఆశగా నిలిచిన VBIT యువత





**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(మార్చి, 04):** ఎస్ఎంఎ టైప్- 2 అనే అరుదైన వ్యాధితో ప్రాణాల కోసం పోరాడుతున్న చిన్నారి ఆర్యన్స్‌కు అండగా ఔషపూర్ లోని విజ్ఞాన భారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎదీ×ు) లో ప్రత్యేకంగా "సేవ్ ఆర్యన్స్" క్రౌడ్ ఫండింగ్ కార్యక్రమం నిర్వహించారు.విద్యార్థులు, అధ్యాపకులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ వంతు సహాయం అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి స్వయంగా హాజరై చిన్నారి ఆర్యన్స్ పరిస్థితిని వివరించారు. "ఒక చిన్నారి ప్రాణం కోసం రాజకీయాలకంటే మానవత్వం ముందుండాలి" అంటూ భావోద్వేగంగా ప్రసంగించారు.తన వంతు సహాయం ప్రకటించడంతో పాటు, సమాజంలోని ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఎదీ×ు విద్యార్థులు సైతం స్పందించి, "మన చిన్న సహాయం... ఒక చిన్నారి జీవితానికి పునర్జన్మ" అనే నినాదంతో విరాళాలు అందించారు. యువతలో సేవా స్ఫూర్తిని పెంపొందించిన ఈ కార్యక్రమం ఘట్‌కేసర్ ప్రాంతంలో హృదయాలను కదిలించింది. చిన్నారి ఆర్యన్స్ పూర్తిగా కోలుకోవడానికి అవసరమైన ఇంజెక్షన్ ఖర్చు రూ. 1.5 కోట్లు కావడంతో, దాతలు ముందుకు వచ్చి సహాయం చేయాలని సుదర్శన్ రెడ్డి గారు విజ్ఞప్తి చేస్తున్నారు.

## అంత్య క్రియలకు ఆర్థిక సాయం



**దోమ, మేజర్ న్యూస్(మార్చి 04):** దోమ మండల పరిధిలోని దాదాపూర్ గ్రామానికి చెందిన కమ్మరి శ్రీనివాస్ చారీ తండ్రి కమ్మరి రామయ్య మంగళ వారం రాత్రి మరణించినారు.ఈ వార్త తెలుసుకున్న శ్రీనివాస్ చారీతో పాటు 10వ తరగతి(దాదాపూర్ స్కూల్).. లో చదువుకున్న తోటి క్లాస్ మేట్స్ అందరూ కలిసి అంత్య క్రియలకు 9000/-రూపాయలు ఆర్థిక సాయం అందించారు.ఈ కార్య క్రమంలో దాదాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డి .శేఖర్, తోటి విద్యార్థులు కె.చెన్నయ్య,నర్సిములు గౌడ్,ఎండీ హాసన్,బి.నరేష్ తో పాటు క్లాస్ మేట్స్ గ్రామస్థులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న దివిటి నరేష్‌కు ఆర్థిక సాయం అందజేసిన బిఆర్ఎస్ నాయకులు



**దోమ,మేజర్‌న్యూస్ (మార్చి 04):** దోమ మండల పరిధిలో ని బొంపల్లి గ్రామంలో గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న దివిటి నరేష్ కు18,000. రూపాయలు ఆర్థిక సాయం అందజేసిన బి ఆర్ ఎస్ నాయకులు గ్రామ సర్పంచ్ విజయపవన్ యాదవ్,ఉప సర్పంచ్ మోసిన్ పాషా, మాజీ ఎంపిటిసి ఆర్. రాములు, వార్డు సభ్యులు డి. ప్రవీణ్ యాదవ్, డి.నర్సింలు, గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు డి. శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ఆర్ శ్రీను,పార్టీ పెద్దలు ఎండి గౌసేదీన్, కె. రమేష్,ఎం. లక్ష్మణ్,గూడెం ఖలీల్, ఎన్. వెంకటయ్య,ఎన్ రాములు,ఎన్ మల్లయ్య,ఎన్. గోవిందు, ఎం. శ్రీను, ఏ. జంగయ్య, కే .నర్సింలు,ఆర్. జంగయ్య, బి ఆర్ ఎస్ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అండర్ డ్రైనేజ్ పనులను బాగు చేసిన బొంపల్లి గ్రామ సర్పంచ్ విజయ పవన్ యాదవ్



**దోమ, మేజర్ న్యూస్ (మార్చి 04):** దోమ మండల పరిధిలోని బొంపల్లి గ్రామంలో గల్లీలో అపరిశుభ్రంగా ఉన్న అండర్ డ్రైనేజ్ పనులను బొంపల్లి గ్రామ సర్పంచ్ విజయ పవన్ యాదవ్ గ్రామ వార్డు నెంబర్ శ్రీలత రాజేష్ దగ్గర ఉండి పరిశుభ్రం చేయించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గ్రామ సర్పంచ్ విజయపవన్ యాదవ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బస్తీ దవాఖానాల్లో రిజిస్టర్‌ల నిర్వాహణలో నిర్లక్ష్యంపై ఆగ్రహం

- విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు
- మున్సిపల్ చైర్మన్ నందారం ప్రశాంత్, కమిషనర్ బలరాంనాయక్



**కొడంగల్, మేజర్ న్యూస్ (మార్చి 4):** బస్తీ దవాఖానాల్లో రిజిస్టర్‌ల నిర్వాహణలో నిర్లక్ష్యంపై కొడంగల్ మున్సిపల్ చైర్మన్ నందారం ప్రశాంత్, కమిషనర్ బలరాంనాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం కొడంగల్ మున్సిపల్ పరిధిలోని 11, 1వ వార్డుల్లో బస్తీ దవాఖానాలను తనిఖీ చేశారు. రికార్డులు సక్రమంగా మెయింటైన్ చేయకుండా నిర్లక్ష్యం వహించడం సరైంది కాదన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న వైద్యులపై జిల్లా డీఎంహెచ్‌వో, డిప్యూటీ డీఎంహెచ్‌వోలకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రికార్డుల నిర్వాహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని, జవాబుదారితనం లేని సిబ్బందిని ఉపేక్షించేది లేదన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొరకు భూమిపూజ



**కోయిలకొండ సూర్యన్యూస్** మండలంలోని ఎల్లారెడ్డి పల్లె గ్రామంలో లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కొరకు భూమి పూజ కార్య క్రమం చేయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు డాక్టర్ హనిమిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ . కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి బడుగు బలహీన వర్గాల ప్రజలకు పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. నారాయణపేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇందిరమ్మ ఇండ్ల పత్రాలను లబ్ధిదారులకు అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు

## ఆరోగ్యమే మహాభాగ్యం...



**సూర్య ఉండవల్లి న్యూస్ :** పేద ప్రజలకు వైద్య సౌకర్యం కల్పించాలని ఉద్దేశంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కృషి వల్ల పల్లె దావకాన నూతన భవన నిర్మాణాన్ని స్థానిక ఎమ్మెల్యే విజయ్ డు. అడిషనల్ కలెక్టర్ నర్సింగరావు ఆధ్వర్యంలో మానవపాడు మండల పరిధిలోని జల్లాపురం గ్రామంలో నూతన భవనాన్ని ప్రారంభోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక సర్పంచ్ నందిని అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వం ఆరోగ్య కోసం విధులు కేటాయించి భవన నిర్మాణాన్ని పూర్తి చేయడం సమీప గ్రామాల లోని ప్రజలకు ఇబ్బందులు లేకుండా వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వాన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని అడిషనల్ కలెక్టర్ నర్సింగ్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఎం హెచ్ ఓ సునందిని వైద్యాధికారులు స్థానిక పెద్దలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక డంప్ సీజ్



**మాగనూర్ సూర్యన్యూస్:** మండలంలోని అమ్మపల్లి గ్రామ శివారులో అక్రమంగా 10 ట్రాక్టర్ల ఇసుకను బుధవారం మైన్స్ ఇన్స్పెక్టర్ ప్రతాప్ రెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ బాల్ రాజ్ సీజ్ చేశారు. అదేవిధంగా ఇసుక డంప్ సమీపంలోనే అనుమానాస్పదంగా ఉన్నఖాళీ ట్రాక్టర్‌ను పోలీస్ స్టేషన్ తరలించినట్లు వారు పేర్కొన్నారు. మండలంలో ప్రభుత్వానికి విరుద్ధంగా ఎవరైనా ఇసుకను అక్రమంగా నిల్వలు, రవాణా చేసిన చట్ట ప్రకారం కఠిన తీసుకుంటామని తెలిపారు.

## 30 ట్రాక్టర్ల డంపు చేసిన ఇసుకను స్వాధీనం చేసుకున్న తాసిల్దార్ జెకె మోహన్



**మదనాపురం సూర్య న్యూస్:** మదనాపురం మండలం కరివేన గ్రామ శివారులో అక్రమంగా నిలచేసిన గుర్తుతెలియని దుండగులు 30 ట్రాక్టర్ల సుమారు 90 టన్నుల ఇసుకను పడేవేసి వెళ్లారు . సమాచారం అందుకున్న పదనాపురం తహసిల్దార్ జై మోహన్ స్వాధీనం చేసుకున్నారు తర్వాత ఎఫ్ఐఆర్ నమోదు కోసం మదనాపురం పోలీస్ స్టేషన్ అధికారికి తెలియజేశారు. స్వాధీనం చేసుకున్న స్టాకును సేఫ్ కస్టడీ కోసం పోలీస్ శాఖకు అప్పగించారు. తదుపరి నివేదిక సకాలంలో సమర్పించబడుతుందని తహసిల్దార్ పేర్కొన్నారు.

# ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక కార్యక్రమంను విజయవంతం చేయాలి



**గద్వాల్ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక కార్యక్రమంను విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు 99 రోజులపాటు నిర్వహించు ప్రజా పాలన... ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలపై బుధవారం ఐడిఓసి సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశమై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ ఈనెల 5న మండల స్థాయిలో తహసిల్దార్ లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి 99 రోజుల కార్యక్రమాలపై ప్రణాళిక తో ముందుకెళ్లాలన్నారు. ప్రభుత్వం 10 అంశాలతో ఐదు దశల్లో నిర్దేశిత తేదీలలో ఆయా కార్యక్రమాలను నిర్వహిస్తున్నందున అందుకు అనుగుణంగా ప్రణాళికను రూపొందించుకోవాలని ఆదేశించారు. మార్చి 6వ తేదీన గ్రామస్థాయిలో గ్రామసభలు, వార్డు సభలు నిర్వహించాలన్నారు. ఆయా శాఖల పరిధిలో వివిధ సంక్షేమ పథకాల అమలు, చేపట్టిన అభివృద్ధి పనుల నివేదికలను సమగ్రంగా రూపొందించి సమర్పించాలన్నారు. భూభారతి, ట్రేడ్ లైసెన్స్, భవన నిర్మాణాల అనుమతులు, తదితర అన్ని దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా సకాలంలో పరిష్కరించేలా సంబంధిత శాఖల అధికారులు పనిచేయాల్సి ఉంటుందన్నారు. ప్రతి కార్యాలయం మొదలుకొని అన్ని గ్రామాల్లో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ తరపున చేయాల్సిన కార్యక్రమాలను వివరించారు. జోగులాంబ గద్వాల జిల్లా ఎన్సిడి స్క్రీనింగ్ లో, టీబీ పరీక్షల్లో చాలా వెనుకబడిందని, 99 రోజుల కార్యాచరణలో లక్ష్యాలను చేరుకోవాలన్నారు. ప్రతి గురువారం మండల స్థాయిలో ఇందిరమ్మ ఇళ్లపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి వంద శాతం లక్ష్యాలను సాధించాలన్నారు. వ్యవసాయం, మహిళా సంక్షేమం, యువత, పర్యావరణం, తదితర విషయాల్లోనూ ప్రణాళిక బద్ధంగా ముందుకెళ్లి జోగులాంబ గద్వాల జిల్లా రాష్ట్రంలోనే అన్ని రంగాల్లో ముందుండేలా సంబంధిత శాఖల అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ 99 రోజుల ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక కార్యక్రమం విజయవంతం చేసేందుకు తమ శాఖ తరపున అవసరమైన సహాయ, సహకారాలను అందించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఇసుక అక్రమ రవాణా కట్టడి చేశామని, ప్రజా వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో అర్రైవ్.. అలైవ్ కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని, పోలీస్ శాఖ తరపున ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రణాళిక బద్ధంగా ముందుకెళ్తామన్నారు. ఈ సమావేశంలో ఆర్డిఓ శ్రీనివాసరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అలంపూర్ ఆలయాలను దర్శించుకున్న రాజస్థాన్ హైకోర్టు జడ్జి



**సూర్య ఉండవల్లిన్యూస్:** అలంపూర్ పట్టణంలోని ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రంలోశ్రీజోగులాంబబాలబ్రహ్మేశ్వర ఆలయాలను దర్శించుకోవడానికి రాజస్థాన్ హైకోర్టు జడ్జి జోగేంద్ర కుమార్ పురోహిత్ బుధవారం ఉదయం దర్శించుకోవడం జరిగింది. అలంపూర్ తాసిల్దార్ ప్రభాకర్ దేవాలయం అధికారులు పూలమాల శాలువాతో ఘనంగా ఆహ్వాన స్వాగతించారు. ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు అభిషేకాలు చేపట్టారు. ఆలయాల పవిత్రత గురించి విశిష్టత గురించి దేవాలయం అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయము అధికారి దీప్తి రెడ్డి పూజారులు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# తాడూరు ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ సూర్యన్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా తాడూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం మ్యాథమెటిక్స్ పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రంలో ఏర్పాటు చేసిన మౌలిక వసతులు, సీసీ కెమెరా వ్యవస్థ, భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థుల హాజరు శాతం, హాల్ టికెట్ల తనిఖీ ప్రక్రియ, బందోబస్తు పరిస్థితులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. మాల్ ప్రాక్టీస్‌కు ఎలాంటి ఆస్కారం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, పరీక్షలు పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో, ఎటువంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు రాసేలా అన్ని ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. తాడూరు పరీక్షా కేంద్రంలో 98 మంది విద్యార్థులకు గాను 96 మంది హాజరు కాగా, ఇద్దరు విద్యార్థులు గైర్హాజరైనట్లు అధికారులు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 34 పరీక్షా కేంద్రాల్లో 6,125 మంది విద్యార్థులకు గాను 5,936 మంది హాజరయ్యారని, 189 మంది గైర్హాజరైనట్లు ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకటరమణ వెల్లడించారు.

## మట్టి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

- సర్పంచ్ పి. వినోద్ కుమార్
- వాహనదారులు... అన్నదాతలు అభినందనలు



**మల్దకల్ సూర్య న్యూస్:** వ్యవసాయ పొలాలకు వెళ్లేందుకు కాలిబాట సరిగ్గా లేక చాలా రోజుల నుంచి ఇబ్బందులు పడుతున్న అన్నదాతలకు సర్పంచ్ పి. వినోద్ కుమార్, అండగా నిలుస్తున్నారు. పొలాలకు వెళ్లేందుకు మట్టి రోడ్లు వేసి ఏండ్ల సమస్యలకు పరిష్కారం చూపుతున్నారు.జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని ఎల్కూర్ గ్రామ నుంచి పూడూర్ శివారు వరకు సర్పంచ్ పి. వినోద్ కుమార్, ఉప సర్పంచ్ తిమ్మప్ప, గ్రామ పెద్దల సహకారంతో మట్టితో గుంతలను పూడ్చి బుధవారం మరమ్మతులు చేశారు. రోడ్లు గుంతలు పడి అధ్వానంగా మారడంతో, ప్రయాణికులకు, పొలాలకు వెళ్లే రైతులకు ఇబ్బందులు కలగకుండా ఈ చర్య తీసుకున్నామన్నారు. రైతులు తమ బాధలు నేటితో తీరాయని అక్కడ పొలాలు ఉన్న రైతులు రోడ్లకు మట్టి వేస్తునడంతో గ్రామ ప్రజలు, రైతులు ఆనందంవ్యక్తంచేశారు. వార్డు మెంబర్స్ రంగస్వామి, సోమసుందర్, గ్రామ రైతులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో

పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, రాజాపూర్, మూసాపేట, దేవరకద్ర రూరల్
వనపర్తి జిల్లా : వనపర్తి ప్రతినిధి, వనపర్తి, వనపర్తి టౌన్, వనపర్తి రూరల్, పాన్‌గల్
నాగర్‌కర్నూల్ జిల్లా : అచ్చంపేట రూరల్, బల్మూర్, మన్ననూర్, అమ్రాబాద్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,
జోగులాంబగద్వాల జిల్లా : గద్వాల ప్రతినిధి, గద్వాల టౌన్, ఎర్రవల్లి చౌరస్తా, వడ్డేపల్లి, మానోపాడు, గట్టు
నారాయణపేట్ జిల్లా : నారాయణపేట రూరల్, కొత్తపల్లి, ఊట్కూర్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757